GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS

T MEDIA

న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

రి.నెం. 100/2020

APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365

మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్


Please Subscribe : tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 193 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 03-01-2025 | పేజీలు : 3

# సంక్రాంతికే రైతు భరోసా...

## 5 నుంచి 7 వరకు దరఖాస్తుల స్వీకరణ

- సాగులో లేని భూములకు లేదు
- సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూముల గుర్తింపు





**టి మీడియా,జనవరి 1,హైదరాబాద్:**

తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్లు పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించిదన్నారు. ఈ మేరకు సబ్ కమిటీ రైతు భరోసా అమలు కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించింది.. రైతుల నుంచి జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ఫీల్డ్ సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాగు భూముల వివరాలు ధ్రువీకరించి, జనవరి 14 నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**సాగులో లేని భూములకు భరోసా లేదు**

పంట పండించే ప్రతి రైతుకు రైతుభరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. సాగులో లేని భూములకు రైతు భరోసా అందించకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ ప్రకారం 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తేల్చగా, సాగులో లేని భూములను తొలగించిన తరువాత 1.30 కోట్ల ఎకరాలకు భరోసా అందించే అవకాశం ఉంది.

**సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూముల గుర్తింపు:**

రైతు భరోసా ప్రయోజనం నేరుగా సాగు చేస్తున్న రైతులకు అందేలా వ్యవసాయ అధికారులు ఫీల్డ్ సర్వే నిర్వహించనున్నారు. శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా ఖచ్చితమైన సాగు భూములను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.

# మను బాకర్, గుకేశ్‌కు ఖేల్‌రత్న

- మరో ఇద్దరు ఒలింపిక్ విన్నర్స్‌కు కూడా




**టీ మీడియా, జనవరి 2, ఢిల్లీ:**

భారత అత్యున్నత క్రీడా పురస్కారం 'ఖేల్ రత్న'లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నలుగురు క్రీడాకారులకు కేంద్రం ఈ అవార్డులను ప్రకటించింది. మను బాకర్ (షుటింగ్), హర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (పారా అథ్లెట్), డి.గుకేశ్ (చెస్) ఖేల్‌రత్నకు ఎంపికయ్యారు. ఈ అత్యున్నత అవార్డులను జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ప్రదానం చేయనున్నట్లు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

మను బాకర్ ,హర్మన్‌ప్రీత్ సింగ్ –హాకీ,ప్రవీణ్ కుమార్ –పారా అథ్లెట్,డి.గుకేశ్ –చెస్.

అర్జున అవార్డులు

ఈ ఏడాది అర్జున అవార్డులు కూడా కేంద్రం ప్రకటించింది. మొత్తం 32 మందిని అర్జున అవార్డుకు ఎంపిక చేసింది. అందులో 17మంది పారా అథ్లెట్లు ఉన్నారు. అందులో తెలంగాణ పారాఅథ్లెట్ దీప్తి జివాంజి కూడా అర్జున అవార్డుకు ఎంపికైంది.

ఎంపికైన అథ్లెట్లు.జ్యోతి యర్రాజీ – అథ్లెటిక్స్.అన్నూ రాణి – అథ్లెటిక్స్.నీతూ – బాక్సింగ్.సావీటీ – బాక్సింగ్.వంటికా – అగర్వాల్ చెస్.సలీమా – టెటే హాకీ.

అభిషేక్ – హాకీ.సంజయ్ – హాకీ.జర్మన్‌ప్రీత్ సింగ్ – హాకీ.సుఖజీత్ సింగ్ – హాకీ.రాకేష్ కుమార్ – పారా ఆర్చరీ.ప్రీతి పాల్ – పారా అథ్లెటిక్స్.జీవన్‌జీ దీప్తి – పారా అథ్లెటిక్స్.అజీత్ సింగ్ – పారా అథ్లెటిక్స్.సచిన్ సర్జేరావు ఖిలారీ – పారాఅథ్లెటిక్స్.ధరంబీర్ – పారాఅథ్లెటిక్స్.ప్రణవ్ సూర్మ – పారా అథ్లెటిక్స్.హెచ్ హెూకాటో సెమా – పారా అథ్లెటిక్స్.సిమ్రాన్ – పారాఅథ్లెటిక్స్.నవదీప్ – పారా అథ్లెటిక్స్.నితీశ్? కుమార్ – పారా బ్యాడ్మింటన్.తులసిమతి మురుగేషన్ – పారా బ్యాడ్మింటన్.నిత్య శ్రీ సుమతి శివన్ – పారా బ్యాడ్మింటన్.మనీషా రామదాస్ – పారా బ్యాడ్మింటన్.కపిల్ పర్మార్ – పారా జూడో.మోనా అగర్వాల్ – పారాషుటింగ్.రుబీనా ఫ్రాన్సిస్ – పారా షుటింగ్.స్వప్నిల్ సురేష్ కుసలే – షుటింగ్.సరబ్జోత్ సింగ్ – షుటింగ్.అభయ్ సింగ్ – స్క్వాష్.సజన్ ప్రకాష్ – స్విమ్మింగ్.అమన్ – రెజ్లింగ్.

బాత్‌రూం పక్కనే పనివాళ్ల గదులు 2లో..

దొంగల దెబ్బకు రోజంతా పట్టణ బంద్ 2లో..

టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఫోర్ వీలర్‌కు పెంచుకోండి 3లో..

# తల్లికి వందనం పథకానికి గ్రీన్ సిగ్నల్

## ఫిషింగ్ హాలిడే సమయంలో రూ.20 వేలు

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు



**టీ మీడియా, జనవరి 2,అమరావతి:**

ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది కేబినెట్. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి అమ్మ ఒడి చెల్లింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలానే.. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు.. ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో.. రూ.20 వేలు ఇవ్వాలని ఏపీ కేబినెట్ నిర్ణయించిది.ఓవైపు హామీల అమలు.. మరోవైపు అభివృద్ధే అజెండాగా జరిగిన ఏపీ కేబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. 14 అంశాలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధాని మాస్టర్ ప్లాన్.. అవసరమైన మార్పుల కోసం అర్బన్ చట్టాన్ని సవరించేందుకు కేబినెట్ ఆమోదించింది. సీఆర్డీఏ 44వ సమావేశంలో నిర్ణయించిన 2,723 కోట్ల విలువచేసే 2 పనులకు ఆమోదం లభించింది. అలాగే పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి 18 పోస్టులు మంజూరు చేసింది ప్రభుత్వం.ఇక టి సిఎస్ కు విశాఖ మిలీనియం టవర్స్‌లో 2.08లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. కాకినాడలో ఎలక్ట్రోలైజర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు 592 ఎకరాల్లో రూ.12 వేల కోట్ల పెట్టుబడులకు అమోదం తెలిపింది. 119 మెగావాట్ల విండ్ పవర్, 130 మెగావాట్ల సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 65వేల కోట్లతో రిలయన్స్‌కు చెందిన 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.తిరుపతి ఈఎస్ఐ ఆస్పత్రి పడకలను 100కి పెంచాలని నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు%ొ% కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు ఓకే చెప్పారు. గతంలో ఆగిపోయిన పనులను పునరుద్దరించాలని నిర్ణయించారు. సూపర్ సిక్స్‌పైనా కేబినెట్‌లో చర్చించారు. వీటితో పాటు మరికొన్ని కీలక అంశాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కేబినెట్ ముగిసిన తర్వాత మంత్రులతో సీఎం విడిగా సమావేశం అయ్యారు. జనవరి 8న ప్రధాని మోదీ వైజాగ్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చించనట్లు తెలుస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారని.. ప్రధాని రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులకు సీఎం చెప్పినట్లు సమాచారం.

# 15-శాతం బస్సు ఛార్జీలు పెంచిన కర్ణాటక

- పెంచుతూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం
- తెలుగు రాష్ట్రాల్లోనూ పెంపు తప్పదా..?




**టీ మీడియా, జనవరి 2, బెంగళూరు :**

బస్సు టికెట్ ఛార్జీలను 15శాతం పెంచుతూ కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ రాష్ట్ర కేబినెట్ ఛార్జీల పెంపునకు ఆమోదం తెలిపింది. ఇంధన ధరలు, సిబ్బందిపై వ్యయం వంటి నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్?కే పాటిల్ తెలిపారు.కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ , నార్త్ వెస్ట్ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ , కళ్యాణ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్, బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్రవాణా కార్పొరేషన్లలో బస్సు ఛార్జీలు 15శాతం పెంచారు. " ఈ నాలుగు ట్రాన్స్?పోర్ట్? కార్పొరేషన్లలో పదేళ్ల క్రితం రోజువారీ డీజిల్ వినియోగం రూ.9.16కోట్లు ఉండేది. ఇప్పుడు అది రూ.13.21 కోట్లకు పెరిగింది. ఇక సిబ్బందిపై రోజువారీ ఖర్చు రూ.12.95 కోట్లు నుంచి రూ.18.36 కోట్లు. అందుకే ఈ ఛార్జీ పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అని హెచ్?కే పాటిల్ తమ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు.

**'ఫ్రీ బస్సు పథకం అలాగే ఉంటుంది'**

కర్ణాటకలో అమలువుతున్న ఫ్రీ బస్సు పథకం 'శక్తి' నాన్?-లగ్జరీ బస్సుల్లో కొనసాగుతుందని పాటిల్ చెప్పారు. రూ.2000 కోట్ల మేర ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను క్లియర్ చేశామని తెలిపారు. అయితే 13శాతం, 15శాతం ఛార్జీల పెంపు గురించి చర్చించామని, కానీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలో ఉన్న టికెట్ రేట్లను పరిశీలించి 15శాతం పెంచాలని తుది నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు.


**తెలుగు రాష్ట్రాల్లోనూ పెంపు తప్పదా?**

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదు హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి. దాదాపు ఏడాదిన్నర పైగా కర్ణాటకలో ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోంది. వీరి స్ఫూర్తితో తెలంగాణలోని కాంగ్రెస్? ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్?లోనూ ఈ ఫ్రీ బస్సు పథకాన్ని అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ పథకానికి సంబంధించి పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ఇటీవల కీలక చర్చలు జరుపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి, ఆర్?టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అంశంపై తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

# తిరుమల వెంకన్న హుండీ ఆదాయం రు:1,365 కోట్లు

## నెల ఆదాయం 113.75కోట్లు

- జులై, ఆగస్టులో అత్యధికంగా 125 కోట్లు



**టీ మీడియా, జనవరి 2,తిరుమల:**

నూతన సంవత్సరం నేపథ్యంలో గతేడాది తిరుమల శ్రీవారి హుండీ లెక్కలను టీటీడీ వెల్లడించింది. 2024లో హుండీ ద్వారా వెంకన్నకు 1,365 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ లెక్కన.. సగటున ఒక్కో నెల హుండీ ఆదాయం 113.75కోట్లు టీటీడీ ఖాతాకు జమవుతోంది. సగటున ఒక్క రోజు హుండీ ఆదాయం 3.73కోట్లుగా రికార్డ్‌లకెక్కుతోంది. గతేడాదిలో జులై, ఆగస్టులో అత్యధికంగా 125 కోట్ల హుండీ ఆదాయం లభించింది.భక్తులు సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా కానుక ప్రియుడైన శ్రీ వేంకటేశ్వరునికి వ్యవసాయ ఉత్పత్తులు, బెల్లం, నవధాన్యాలు, పశువులు, బంగారం, వాహనాలు, విలువైన రాళ్లు, విదేశీ కరెన్సీ, భూమితో సహా వివిధ కానుకలను సమర్పిస్తూ ఉంటారు. శ్రీవారికి ముడుపులు కట్టి హుండీలో భక్తులు చెల్లించే కానుకలు టీటీడీకి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుతున్నాయి. తిరుమలేశుడి హుండీ ఆదాయం ప్రతి నెల వంద కోట్లు క్రాస్ అవుతుండడంతో వెంకన్న ఆదాయం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఎంతలా అంటే.. కొవిడ్ తర్వాత గత 33 నెలలుగా వంద కోట్ల ట్రెండ్ కంటిన్యూ అవుతోంది. ఈ క్రమంలోనే.. సామాన్య భక్తుల నుండి సంపన్నుల వరకు హుండీలో సమర్పిస్తున్న కానుకలతో గతేడాది శ్రీవారి హుండీ ఆదాయం 1,365 కోట్ల రూపాయలు దాటింది. హుండీ ద్వారా సగటు రోజువారీ సాధారణ రోజుల్లో రూ.3.6 కోట్లు, వారాంతాల్లో రూ.3.85 కోట్లుగా ఉంది. డిసెంబర్ 31న ఆలయానికి హుండీ ఆదాయం రూ.4.10 కోట్లు వచ్చినట్లు టీటీడీ తెలిపింది.

గత ఏడాది సుమారు 99 లక్షల మంది భక్తులు తలలు నీలాలు సమర్పించగా%ొ% 9 లక్షల మంది యాత్రికులు తమ మూడు కత్తెర్లు ఇచ్చారు.

**ఆదాయం నేలవారి వివరాలు**

జనవరిలో 116.46 కోట్ల ఆదాయం,ఫిబ్రవరిలో 111.71 కోట్లు,మార్చిలో 118.49 కోట్లు,ఏప్రిల్‌లో 101. 63 కోట్లు,మే నెలలో 108.28 కోట్లు,జూన్‌లో 113.64 కోట్లు, జులైలో 125.35 కోట్లు,ఆగస్టులో 125.67 కోట్లు,సెప్టెంబర్‌లో 114.11 కోట్లు,అక్టోబర్‌లో 107.30 కోట్లు,నవంబర్‌లో 111.30 కోట్లు,డిసెంబర్‌లో 111.27 కోట్లు, మొత్తంగా..

ఏడుకొండలస్వామి ఆదాయం కొండలు కొండలుగా పెరుగుతూనే ఉంది. ఇక.. గతేడాది మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ ప్రకటించింది.

# టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఫోర్ వీలర్‌కు పెంచుకోండి

- ఫోన్‌లోనే ఈజీగా ఇలా

**టీ మీడియా.జనవరి2,క్రైమ్:**
చాలా మంది ముందుగా టూ వీలర్ తీసుకొని దానికి డ్రైవింగ్ లైసెన్స్? పొందుతుంటారు. ఆ తర్వాత ఇంటి అవసరాలు, ఉద్యోగం, వ్యాపారం ఇలా వివిధ అవసరాల దృష్ట్యా మరో వాహనం తీసుకుంటుంటారు. కారు, ఆటో ఇంకా మరేదైనా వెహికల్ కావొచ్చు. అయితే, ఇలా మరో వెహికల్ తీసుకున్నప్పుడు దానికోసం సెపరేట్?గా ఇంకో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోకుండా ఉన్న టూ వీలర్ లైసెన్స్?లోనే ఆ వెహికల్?ని యాడ్ చేసుకోవచ్చు. అందుకోసం ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. చాలా సింపుల్?గా ఇంట్లో కూర్చునే ఆన్?లైన్?లో అప్లై చేసుకునే అవకాశం కల్పిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. అదెలాగో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఇందుకోసం ముందుగా కొత్త వాహనం కోసం లెర్నింగ్ లైసెన్స్ అప్లై చేసుకోవాలి. అందుకోసం స్లాట్ బుక్ చేసుకొని మీరు ఎంచుకున్న ఆర్టీఏ ఆఫీస్?లో డెమో టెస్ట్ క్లియర్ చేయాలి. ఆ తర్వాత పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్?కి అప్లై చేసుకొని టెస్ట్ డ్రైవ్ పూర్తి చేస్తే మీకు కొత్త వాహనం యాడ్ అయిన న్యూ డ్రైవింగ్ లైసెన్స్ వస్తుంది.



**అవసరమైన పత్రాలు :**
మునుపటి డ్రైవింగ్ లైసెన్స్,ఆధార్ కార్డ్,అడ్రస్ ప్రూఫ్,
ఇలా ఫోన్‌లోనే "లెర్నర్" పొందండి!
న్యూ వెహికల్ లెర్నర్ లైసెన్స్ కోసం ఎలా అప్లై చేసుకోవాలంటే
ముందుగా తెలంగాణ
ఆర్ టి ఎ అధికారిక పోర్టల్ https://transport.telangana.gov.in/ని సందర్శించాలి.
అప్పుడు హోమ్ పేజీలో రైట్ సైడ్ "ఆన్‌లైన్ సేవలు మరియు చెల్లింపుల కోసం ఇక్కడ క్లిక్ చేయండి" అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే న్యూ పేజీ ఓపెన్ అవుతుంది. ఓపెన్ అయిన కొత్త పేజీలో "కొత్త తరగతి వాహనాన్ని జోడించడానికి లెర్నర్ లైసెన్స్"అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. ఆపై ఓపెన్ అయిన పేజీలో స్లాట్ బుకింగ్ కొనసాగించండి అనే ఆప్షన్?పై నొక్కాలి.అనంతరం ఓపెన్ అయిన పేజీలో కొత్త తరగతి వాహనం యొక్క జోడింపు కోసం లెర్నర్ లైసెన్స్ అనే ఆప్షన్?ను సెలెక్ట్ చేసుకోవాలి.అప్పుడు దాని కింద డ్రైవింగ్ లైసెన్స్ నంబర్, ఇష్యూ డేట్, డేట్ ఆఫ్ బర్త్, మొబైల్ నంబర్ అడుగుతుంది. అవి ఎంటర్ చేస్తే మీ మొబైల్?కు ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేయాలి.ఆ తర్వాత మీ డ్రైవింగ్ లైసెన్స్ డిస్?ప్లే అవుతుంది. అప్పుడు గెట్ డిటెయిల్స్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం మీ వివరాలు ఓపెన్ అవుతాయి.అవి కరెక్ట్?గా ఉన్నాయో లేదో చెక్ చేసుకొని తర్వాత ఆధార్ నంబర్, అడ్రస్ ప్రూఫ్ వంటి మిగిలిన వివరాలను ఎంటర్ చేయాలి. ఆపై మీ డ్రైవింగ్ లైసెన్స్‌లో యాడ్ చేయాలనుకుంటున్న మీ న్యూ వెహికల్ క్లాస్?ను ఎంచుకోవాలి. ఆ తర్వాత వివరాలన్నీ సరి చూసుకొని సేవ్ అండ్ కంటిన్యూ ఆప్షన్?పై నొక్కాలి.అప్పుడు లెర్నింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్ కోసం తగిన తేదీని సెలెక్ట్ చేసుకోవాలి.(అక్కడ పేర్కొన్న విధంగా అందుబాటులో ఉన్న సమయ స్లాట్‌లను ఎంచుకోవాలి)ఇక చివరగా దానికి తగిన చెల్లింపును పూర్తి చేయాలి. ఆపై అప్లికేషన్ ప్రింట్?పై నొక్కి అప్లికేషన్ ఫామ్?ని డౌన్?లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు ఎంచుకున్న సమయంలో ఆర్టీఏ ఆఫీస్‌లో డెమో టెస్ట్ క్లియర్ చేస్తే లెర్నింగ్ లైసెన్స్ వస్తుంది.
ఇక్కడ లైసెన్స్ తీసుకోండి - విదేశాల్లో డ్రైవ్ చేయండి.
పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఎలా అప్లై చేయాలంటే
లెర్నింగ్ లైసెన్స్ పొందాక 30 రోజులు కంప్లీట్ అయితే పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి. ముందుగా తెలంగాణ అధికారిక పోర్టల్ https://transport.telangana.gov.in/ని సందర్శించాలి.ఆ తర్వాత "ఆన్‌లైన్ సేవలు మరియు చెల్లింపుల కోసం ఇక్కడ క్లిక్ చేయండి" అనే ఆప్షన్?పై క్లిక్ చేస్తే కొత్త పేజీ ఓపెన్ అవుతుంది.అప్పుడు అక్కడ "డ్రైవింగ్ లైసెన్స్‌కు వాహనం యొక్క క్లాస్‌ని జోడించడం" అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి.అనంతరం ఓపెన్ అయిన పేజీలో పేర్కొన్న వివరాలను నమోదు చేయాలి. ఆ తర్వాత మీ వ్యక్తిగత వివరాలు డిస్?ప్లే అవుతాయి.అవి చెక్ చేసుకొని మరో విభాగానికి వెళ్లి.. డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్? కోసం మీకు ఇష్టమైన తేదీ, సమయాన్ని ఎంచుకుని, చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి. ఆపై అప్లికేషన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకోవాలి.ఆ తర్వాత మీరు ఎంచుకున్న సమయానికి డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి డ్రైవింగ్ టెస్ట్ క్లియర్ చేయాలి. ఆపై 20-30 రోజుల్లో కొత్త డ్రైవింగ్ లైసెన్స్‌ని అందుకుంటారు.



## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా ,డిసెంబర్ 2, ఆత్మకూరు :**
ఆత్మకూరు మండలంలోని శ్రీ మల్లాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఇందులో భాగంగా స్వస్తి పుణ్య హవాచకం, బజారోహణం గణపతి పుణ్య వాచకం,వేద పారాయణం మంగళ హారతి కలశ పూజ చేపట్టారు. అనంతరం అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. అలాగే లక్ష్మీనారాయణ హోమం దత్తాత్రేయ స్వామి కి, వెంకటేశ్వర స్వామి కి 108 కళశాల తో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. శివ సుబ్రహ్మణ్యం బృందం చే అష్టోత్తర శత ఘటాభిషేకం ఘనంగా చేశారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య పూజారి పీవీఎస్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట రాఘవన్, కిషోర్ శర్మ, సుధీర్, మోహన్ రెడ్డి చెన్నయ్య, బాలరాజు బాలేశ్వర్,వెంకటేష్ వెంకటకృష్ణారెడ్డి మరియు మహిళా భక్త బృందం పాల్గొన్నారు.



## జూనియర్ కాలేజీలో విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనికి

**టీ మీడియా ,డిసెంబర్ 2, ఆత్మకూరు :**
ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూరులో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అంజయ్య ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశాన్ని ఇస్తూ వచ్చే మార్చిలో జరిగే పరీక్షల్లో చక్కటి రిజల్ట్స్ తీసుకో రావాలని తెలియజేశారు. మీ కాలేజీకి మంచి పేరు తేవాలని సూచిస్తూ, అనేక సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. అలాగే ఇటీవల జరిగినటువంటి వాలీబాల్ పోటీలో నేషనల్ లెవెల్ కు వెళ్లినటువంటి సమీనా బేగం లో కూడా అభినందించి ఫిజికల్ డైరెక్టర్ రాఘవేందర్ ని కూడా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భాగ్య వర్ధన్ రెడ్డి, విశ్వేశ్వర్ మరియు లెక్చరర్ అందరూ పాల్గొనడం జరిగింది.

# ఆకాశమే హద్దుగా కుప్పం అభివృద్ధి

- కార్గోతో పాటు డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్
- శాటిలైట్ సిటీగా మార్చే ప్రయత్నం

**టీ మీడియా, జనవరి 2,కుప్పం:**
సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఆరేళ్ల క్రితం భూమి పూజ జరిగినా.. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కుప్పం ఎయిర్ పోర్టు నిర్మాణం ఇప్పుడు ఊపందుకోబోతోంది. కుప్పం ప్రాంతంలోని వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి కార్గో ఎయిర్ పోర్ట్ అవసరమని 2014 నుంచి 2019 మధ్య ఉన్న టీడీపీ ప్రభుత్వం భావించింది. ఈ మేరకు అప్పటి ప్రభుత్వం నిర్మాణ చర్యలు కూడా చేపట్టింది. ఇందులో భాగంగానే రామకుప్పం, శాంతిపురం మండలాలకు మధ్యలో ఉన్న విజాలాపురం దగ్గర ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి 2018 సెప్టెంబర్‌లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కడిసినకుప్పం, కిలాకపోడు, మనీంద్రం గ్రామాల్లో 395 ఎకరాలను రైతుల నుంచి ప్రభుత్వం సేకరించింది. మరో 100 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేటాయించింది.

### కార్గోతో పాటు డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్

అయితే 2019లో రాష్ట్రంలో టీడీపీ అధికారాన్ని కోల్పోవడంతో కుప్పం ఎయిర్‌పోర్ట్ అంశం అటకెక్కింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్.. కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో మళ్లీ కదలిక వచ్చింది. గతంలో నిర్మించదలచిన కార్గోతో పాటు డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్ కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### 1005 ఎకరాలను సేకరిస్తోన్న ప్రభుత్వం

ఎయిర్ పోర్ట్‌ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో 1005 ఎకరాలను సేకరించే పని ప్రారంభమైంది. ఈ మేరకు జిల్లా యంత్రాంగానికి ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లేఖ రాసింది. రామకుప్పం మండలంలోని కిలాకపోడు, మనీంద్రం, విజలాపురం గ్రామాల పరిధిలో ఉన్న భూములను అప్పగించాలని కోరింది. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడం కోసం ఇప్పటికే జిల్లా యంత్రాంగం సర్వే పూర్తి చేసింది. గుర్తించిన భూముల కోసం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది.



### శాటిలైట్ సిటీగా మార్చే ప్రయత్నం

త్వరలోనే సీఎం చంద్రబాబు, కేంద్ర పౌర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా కుప్పం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగబోతోంది. బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానంగా కుప్పం ఎయిర్‌పోర్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి.. శాటిలైట్ సిటీగా కుప్పంను మార్చాలని ప్రయత్నిస్తోంది. లాజిస్టిక్ హబ్ గా కుప్పంను మార్చి కార్గో విమానాల ట్రాఫిక్‌ను పెంచి కుప్పంను వేగంగా అభివృద్ధి చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తోంది.



## మను బాకర్, గుకేశ్‌కు ఖేల్?రత్న

### - మరో ఇద్దరు ఒలింపిక్ విన్నర్స్?కు కూడా

**టీ మీడియా, జనవరి 2, ఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడా పురస్కారం 'ఖేల్ రత్న'లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నలుగురు క్రీడాకారులకు కేంద్రం ఈ అవార్డులను ప్రకటించింది. మను బాకర్ (షూటింగ్), హర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (పారా అథ్లెట్), డి.గుకేశ్ (చెస్) ఖేల్‌రత్నకు ఎంపికయ్యారు. ఈ అత్యున్నత అవార్డులను జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ప్రదానం చేయనున్నట్లు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. మను బాకర్ ,హర్మన్‌ప్రీత్ సింగ్ -హాకీ,ప్రవీణ్ కుమార్ -పారా అథ్లెట్,డి.గుకేశ్ -చెస్.
అర్జున అవార్డులు : ఈ ఏడాది అర్జున అవార్డులు కూడా కేంద్రం ప్రకటించింది. మొత్తం 32 మందిని అర్జున అవార్డుకు ఎంపిక చేసింది. అందులో 17మంది పారా అథ్లెట్లు ఉన్నారు. అందులో తెలంగాణ పారాఅథ్లెట్ దీప్తి జివాంజి కూడా అర్జున అవార్డుకు ఎంపికైంది. ఎంపికైన అథ్లెట్లు.జ్యోతి యర్రాజీ - అథ్లెటిక్స్.అన్నూ రాణి - అథ్లెటిక్స్.నీతూ - బాక్సింగ్.సావీటీ - బాక్సింగ్.వంటికా - అగర్వాల్ చెస్.సలీమా - టెటే హాకీ. అభిషేక్ - హాకీ.సంజయ్ - హాకీ.జర్మన్‌ప్రీత్ సింగ్ - హాకీ.సుఖజీత్ సింగ్ - హాకీ.రాకేష్ కుమార్ - పారా ఆర్చరీ.ప్రీతి పాల్ - పారా అథ్లెటిక్స్.జీవన్‌జీ దీప్తి - పారా అథ్లెటిక్స్.అజీత్ సింగ్ - పారా అథ్లెటిక్స్.సచిన్ సర్జేరావు ఖిలారీ - పారాఅథ్లెటిక్స్.ధరంబీర్ -పారాఅథ్లెటిక్స్.ప్రణవ్ సూర్మ - పారా అథ్లెటిక్స్.హెచ్ హోకాటో సెమా - పారా అథ్లెటిక్స్.సిమ్రాన్ - పారాఅథ్లెటిక్స్.నవదీప్ - పారా అథ్లెటిక్స్.నితీశ్? కుమార్ - పారా బ్యాడ్మింటన్.తులసిమతి మురుగేషన్ - పారా బ్యాడ్మింటన్.నిత్య శ్రీ సుమతి శివన్ - పారా బ్యాడ్మింటన్.మనీషా రామదాస్ - పారా బ్యాడ్మింటన్.కపిల్ పర్మార్ - పారా జూడో.మోనా అగర్వాల్ - పారాషూటింగ్.రుబీనా ఫ్రాన్సిస్ - పారా షూటింగ్.స్వప్నిల్ సురేష్ కుసలే - షూటింగ్.సరబ్జోత్ సింగ్ - షూటింగ్.అభయ్ సింగ్ - స్క్వాష్.సజన్ ప్రకాష్ - స్విమ్మింగ్.అమన్ - రెజ్లింగ్?.


మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఎజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఎజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook





## జూనియర్ కాలేజీలో విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనికి

**టీ మీడియా ,డిసెంబర్ 2, ఆత్మకూరు :**ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూరులో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అంజయ్య ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశాన్ని ఇస్తూ వచ్చే మార్చిలో జరిగే పరీక్షల్లో చక్కటి రిజల్ట్స్ తీసుకో రావాలని తెలియజేశారు. మీ కాలేజీకి మంచి పేరు తేవాలని సూచిస్తూ, అనేక సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. అలాగే ఇటీవల జరిగినటువంటి వాలీబాల్ పోటీలో నేషనల్ లెవెల్ కు వెళ్లినటువంటి సమీనా బేగం లో కూడా అభినందించి ఫిజికల్ డైరెక్టర్ రాఘవేందర్ ని కూడా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భాగ్య వర్ధన్ రెడ్డి, విశ్వేశ్వర్ మరియు లెక్చరర్ అందరూ పాల్గొనడం జరిగింది.


## న్యూ ఇయర్ విషెస్ చెప్పాడని విద్యార్థిపై దాడి..

### -మనస్తాపంతో ఆత్మహత్య

**టీ మీడియా ,డిసెంబర్ 2, రాజన్న సిరిసిల్ల :**
అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పాడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. ఎంతో ఉత్సాహంగా తన క్లాస్‌మేట్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు సదరు విద్యార్థిపై దాడి చేశారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంభీరావు పేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. శివకిశోర్ అనే10వ తరగతి విద్యార్థి న్యూ ఇయర్(బుధవారం) సందర్భంగా తన క్లాస్‌మేట్ అమ్మాయికి విషెస్ చెప్పాడు. కాగా, మా అమ్మాయికి విషెస్ చెప్తావా అని బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శివకిశోర్‌పై దాడి చేశారు. మనస్థాపానికి గురైన శివ కిశోర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య విషయం తెలుసుకొని అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా ,డిసెంబర్ 2, ఆత్మకూరు :**ఆత్మకూరు మండలంలోని శ్రీ మల్లాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఇందులో భాగంగా స్వస్తి పుణ్య హవాచకం, బజారోహణం గణపతి పుణ్య వాచకం,వేద పారాయణం మంగళ హారతి కలశ పూజ చేపట్టారు. అనంతరం అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. అలాగే లక్ష్మీనారాయణ హోమం దత్తాత్రేయ స్వామి కి, వెంకటేశ్వర స్వామి కి 108 కళశాల తో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. శివ సుబ్రహ్మణ్యం బృందం చే అష్టోత్తర శత ఘటాభిషేకం ఘనంగా చేశారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య పూజారి పీవీఎస్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట రాఘవన్, కిషోర్ శర్మ, సుధీర్, మోహన్ రెడ్డి చెన్నయ్య, బాలరాజు బాలేశ్వర్,వెంకటేష్ వెంకటకృష్ణారెడ్డి మరియు మహిళా భక్త బృందం పాల్గొన్నారు.






## ఫిర్యాదు చేయడానికి వెళ్తే -నాపైనే కేసులు పెట్టారు

### -ప్రజావేదికలో బాధితుల నుంచి వినతులు

**టీ మీడియా ,డిసెంబర్ 2, అమరావతి :** ప్రజావేదికకు వివిధ సమస్యలతో బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఫిర్యాదులు అందచేశారు. బాధితుల నుంచి రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.దివ్యాంగులకు 1992లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన భూమిని వైఎస్సార్‌సీపీ నాయకులు కబ్జా చేసి బెదిరిస్తున్నారని పల్నాడు జిల్లా గురజాలకు చెందిన ఆనందరావు వాపోయారు. పొలం అమ్ముతానని మహేశ్వరరెడ్డి అనే వ్యక్తి తన దగ్గర నుంచి అడ్వాన్స్‌గా 12 లక్షలు తీసుకొని, ఇప్పుడు అగ్రిమెంట్ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నాడని గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో తన ఇంటిని తగులబెట్టిన వారిపై ఫిర్యాదు చేయడానికి వెళితే నిందితుల పక్షాన నిలిచిన పోలీసులు తనపైనే ఎదురు కేసులు పెట్టారని చిత్తూరు జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లెకు చెందిన రెడ్డప్ప వాపోయారు.గుంటూరులో తాను కొనుగోలు చేసిన స్థలాన్ని వేరొకరి పేరుతో మార్చిన మోసగాళ్లపై చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్‌కు చెందిన నవీన్ ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లా పొదిలి మండలంలో తాను కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా నారాయణరెడ్డి అనే వ్యక్తి వేధిస్తున్నాడని గుంటూరు జిల్లా రెడ్డిపాలేనికి చెందిన పోకా నాగేంద్రమ్మ వాపోయారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పెట్టిన కానిస్టేబుల్ పరీక్షాపత్రంలో తప్పుల కారణంగా తాము ఉత్తీర్ణత సాధించలేదని, తమకు ఈవెంట్స్‌లో పాల్గొనే అవకాశం కల్పించాలని పలువురు అభ్యర్థులు కోరారు.తాను అరుదైన వ్యాధితో పోరాడుతున్నానని, మందులకు నెలకు రూ.20 వేలు అవుతున్నాయని విజయవాడ యనమలకుదురుకి చెందిన అనసూయ తెలిపారు. తాను 2016 నుంచి పల్మనరీ హైపర్ టెన్షన్? అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నానని అన్నారు. దీనికి గుండె, ఊపిరితిత్తులు మార్పిడి చేయాలని లేదంటే జీవితాంతం ముందులు వాడాలని డాక్టర్లు చెప్పినట్లు తెలిపారు. ఈ మందుల కోసం నెలకి 20 వేల రూపాయలు అవుతున్నాయని చెప్పారు. తమకు సాయం చేయాలని కోరారు.